373) భైరవి

ప॥ ఆతడే విష్ణుం డఖిలము నడపెడి। యీతల నెవ్వరి కేటికి జింతా॥

చ॥ పుట్టించ బెంచగ పొడ వెక్కించ దేహుల। గట్టిగా మాటలాడించ గదలించ।
పట్టి వాన గురియించ పైరుల మొల। తిట్టపెట్ట నొకానొక దేవుడు గలడు॥

చ॥ అన్నపానము లొసగ నాపదలు గడపగ। పన్ని మాయలు భువి బచరించ।
విన్నపాలు సురలవి విని యందరి రక్షింప। వున్నతోన్నతుడై నొకనొకాకర్త గలడు॥

చ॥ కాల మక్షయము సేయ కర్మము ఫలింపజేయ। తాళుకొని మురపించ దలపించ।
పాలుపడి శ్రీవేంకటపతియై వేదాలుచెప్పే-। యేలిక యొకానొకయీశ్వరుడు గలడు॥